## సీఎం పర్యటనపై అధికారులతో కలెక్టర్ సమీక్ష




4 లో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 25 మార్చి 2025 | పేజీలు 8

# 'పేదల సేవ'కు సీఎం చంద్రబాబు

**ఒకటిన పెద్దగంజాంకు ముఖ్యమంత్రి చంద్రబాబు**


**పండుగలా సీఎం పర్యటన ఏర్పాట్లు చేపట్టాలి**

**వంద శాతం పనులు పూర్తిచేసే బాధ్యత అధికారులదే**

**సమస్యలు లేని గ్రామంగా పెద్దగంజాంను తీర్చిదిద్దుతాం**

**ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశాలు**

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి, జెసి ప్రఖర్ జైన్**



పర్చూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ ఒకటో తేదీ పెద్దగంజాం పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ప్రకాష్‌జైన్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. పేదల సేవలో... భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హెలీప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి చూశారు. పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామమంతా కలిగి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గ్రామస్తుల ముఖాముఖి సభ స్థలాన్ని పరిశీలించారు. అలాగే కార్యకర్తల ముఖాముఖి సభా వేదిక, అధికారుల తో సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒకటో తేదీన గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహిస్తారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సీఎం చంద్రబాబు పర్యటనను ప్రజలంతా పండుగల నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సీఎం చంద్ర బాబుకు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అధినేత రాకతో ఈ గ్రామ ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు మిగతా 3లో




## 'నక్షా' కింద ఒంగోలు కార్పొరేషన్ ఎంపిక

**ఏపిలో ఎంపికైన పది మున్సిపాలిటీల్లో ఒంగోలుకు అవకాశం**

**మూడు విడతల్లో రూ.30 కోట్లను అందజేయనన్న కేంద్ర ప్రభుత్వం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ సర్వే ఇన్ హెబిటేషన్స్ ఇన్ అర్బన్ ఏరియాస్ (నక్షా) ప్రోగ్రాం కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని 10 మున్సిపాలటీలను ఎంపిక చేశారు. వాటిలో ఒంగోలు నగరపాలక సంస్థ ఒకటి. ఈ పథకం కింద అర్బన్ ప్రాపర్టీస్‌ను డిజిటిలైజేషన్ చేస్తారు. డిజిటిలైజేషన్ పూర్తి చేసుకున్న పురపాలక సంఘాలకు కేంద్ర ప్రభుత్వం మూడు విడతలలో రూ 30 కోట్ల చొప్పున సంబంధిత పురపాలక సంఘానికి ఇన్సెంటివ్గా అందజేస్తారు. ఈ పథకం క్రింద ఒంగోలు నగరపాలక సంస్థలోని హెబిటేషన్స్ అన్నియు డ్రోను కెమారాతో ఇమేజస్ తీసుకోవాలన్నారు. ఓ.ఆర్.ఐ (ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్)ల ఆధారంగా ఇంటింటి సర్వే నిర్వహించడానికి టీములు ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ టీములు రోజు వారీగా నిర్దేశిత ప్రాంతాలలో ఓ.ఆర్.ఐ ఆధారంగా ఇంటింటి పాలిగాన్స్ను రోవర్ల సహాయంతో తయారు చేస్తారు. దీనిని గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ అంటారు. దీనికి సుమారు 45 రోజుల సమయం తీసుకొని పూర్తి చేస్తారు. రోవర్లు తక్కువగా వున్న నేపథ్యంలో రాష్ట్ర పురపాలక సంఘాల డైరెక్టర్ ఆదేశాల మేరకు ఇతర పురపాలక సంఘాల నుండి 15 రోవర్లు సమకూర్చు కోవడం జరిగింది. ఈ నక్షా పథకం వలన ప్రజల ఆస్తులకు రక్షణ వుండడమే కాక సరిహద్దుల గొడవలు శాశ్వతంగా ఉండవు. 26.03.2025 నుండి రోవర్లు సహాయంతో సర్వేకు వచ్చే సెక్రటరీల టీంకు ప్రజలు సహకరించవల్సిందిగా కమిషనర్ డా. కె. వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# కందుకూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

**పట్టణంలో 1.37 కోట్ల నిధులతో వివిధ పనులకు శంకుస్థాపన**

**మౌలిక వసతులకు పెద్దపీట: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఇచ్చిన హామీల మేరకు పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. కందుకూరు పట్టణం 30వ వార్డు నాంచారమ్మకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, డ్రైన్‌కు భూమిపూజలో పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ సర్కిల్‌లో 1.07 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ భూమిపూజలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్లతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేసామని తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా పామూరు రోడ్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ చేస్తున్నామని మరియు భవిష్యత్తులో పట్టణంలోని అన్ని జంక్షన్స్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓ.వి.రోడ్డులో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన మజ్జిగను స్థానికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వ రరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాస రావు, ఘట్టమనేని హరిబాబు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, గొంది నరసింగరావు, మొదడుగు వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, అప్పన పోయిన వెంకట నరసింహం,



మిగతా 3లో

## మహిళలు, పిల్లల సలహా కేంద్రాల నిర్వహణకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళలు, పిల్లల సలహా కేంద్రాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్ మరియు ప్రకాశం జిల్లాలో మహిళల, పిల్లల సలహా కేంద్రాల నిర్మాణం, అభివృద్ధి, పథకాలు, కేటాయించిన, వాడిన నిధుల, పనితీరు, సిబ్బంది గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళలు, పిల్లల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ వివరణ ఇచ్చారు. దేశంలో హింసకు గురైన మహిళలకు మద్దతు, సహాయం అందించడానికి ఏర్పాటైనది 'వన్ స్టాప్ సెంటర్లు (సలహా కేంద్రాలు) పథకం'. ఈ సెంటర్లలో రక్షణ, వైద్య, చట్టపర, మానసిక, తాత్కాలిక వసతి, కౌన్సిలింగుతో సహా అనేక రకాల సేవలు అందించబడు చున్నవని, అవసరాన్ని బట్టి ఈ కేంద్రాలు నిర్వహించబడ తాయని, ప్రతి జిల్లాలో ఒక కేంద్రం ఉండేటట్లుగా కేంద్రం రాష్ట్రాలను ప్రోత్సహిస్తుందని, నేరాల రేటు అధికంగా వుండే జిల్లాలలో, పెద్ద భౌగోళిక ప్రాంతాలలో ఆకాంక్ష జిల్లాలో అదనపు కేంద్రాలు మిగతా 3లో



## 'పేదల సేవ'కు సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి** తీసుకుంటుందని వివరించారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో వంద శాతం సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, నివాస గృహాలు, రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల వారికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుబాట్లు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులపాటు అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ అధికార యంత్రంగానే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్, గ్లోరియా, డీఎస్పీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కందుకూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

**మొదటి పేజీ తరువాయి** సవిడిబోయిన వెంకట కృష్ణ, మంచిరాజు వెంకట మురళీకృష్ణ, నల్లబోతుల మురళి, అత్తంటి శివకృష్ణ, గుర్రం మాల్యాద్రి, వడ్డేవల్లి వెంకటరావు, పీలా శ్రీనివాసరావు, రావూరి రామకోటయ్య, గుర్రం మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, అత్తోట మధుబాబు, నల్లూరి సూర్యనారాయణ, చుండూరి శ్రీనివాసరావు, మేడా మల్లికార్జున, కొత్తూరు వెంకటసుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల సలహా కేంద్రాల నిర్వహణకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

**మొదటి పేజీ తరువాయి** నడుపబడతాయని తెలిపారు. దేశంలోని పిల్లల శ్రద్ధ, సంరక్షణ కొరకు చదువు, శిక్షణ, వినోదం, ఆరోగ్యం, సలహా, దత్తత, పెంపకం, మానసిక ఆరోగ్యం వంటి పలు సేవలను అందించుటకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను 'మిషన్ వాత్సల్య పథకం' ద్వారా అమలుచేయుచున్నదని తెలిపారు. అన్ని పథకాలకు నూరు శాతం ఆర్థిక సహాయాన్ని రాష్ట్రాలకు కేంద్రం అందిస్తుందని, అన్ని పథకాలను రాష్ట్రాలు అమలుచేస్తాయని తెలిపారు. దేశం మొత్తంలో 894 వన్ స్టాప్ సెంటర్లు ఆమోదించబడగా, 802 నిర్వహణలో వున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో ఆమోదించబడిన 26 కేంద్రాలన్నీ నిర్వహణలో ఉండగా, ప్రకాశం జిల్లాలో ఆమోదించిన 1 కేంద్రం నిర్వహణలో వున్నదని గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌కు రూ 1,394.15 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# అసత్య కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోం

### టిడిపికి, కమ్మవారి సేవా సంఘానికి ఎలాంటి సంబంధం లేదు

### మీడియాతో సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కమ్మవారి సేవా సంఘం సమావేశంపై విపక్ష వైసిపి పత్రిక పత్రిక విషపు వ్రాతలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అగ్రహాన్ని వ్యక్తం చేశారు. కమ్మవారి సేవాసంఘం సమావేశంపై విపక్ష వైసిపి పత్రికలో వచ్చిన కథనంపై కమ్మవారి సేవాసంఘం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఒంగోలులోని ఓప్రముఖ హొటల్లో జరిగిన కమ్మవారి ఆత్మీయ సమావేశంలో సేవాకార్యక్రమాలపై సమీక్షంచుకున్నామని, అసమావేశంలో ఉభయరాష్ట్రాల ప్రముఖులు వచ్చారాని, ఆ సమావేశంలో సేవా కార్యక్రమాలపై చర్చించమని, ఆసమావేశానికి అనేక మంది ప్రముఖులు హాజరయ్యారన్నారు. ఈసమావేశంపై ఆ పత్రికలో స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుపై




అసంతృప్తిగా ఉన్నట్లు చిలువలు పలువలు వ్రాసారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. దామచర్ల జనార్దన్ తమ లీడర్ అని, ఆయనతో మాకు మంచి సంభందాలు ఉన్నాయన్నారు. దామచర్లకు తమకు ఏవో పొరపచ్చాలున్నట్లు వ్రాయడం మీడియా విలువలను దిగజార్చినట్లు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి వ్రాతలపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు ఆయన అన్నారు. కమ్మ సంఘం పేద విద్యార్థులకు, అనాథలకు సేవచేసేందుకే ఈ సంఘం ఏర్పడింద న్నారు. ఇదేవిధంగా పిచ్చి రాతలు రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో రావుల పద్మజ, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతిరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటనారాయణ, గోగినేని శ్రీనివాసరావు, కాశిరావు, దుగ్గినేని వెంకట్రావు, యువజన విభాగం అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, చిమ్మిరి బాలకృష్ణ, యువజన విభాగం కార్యదర్శివేమూరి వెంగయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు ఎప్పుడు?!


### సందర్శించిన కౌలు రైతు సంఘాల నాయకులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఆరుగాలం కష్టించి, పండించిన పంటకు మద్దతు ధర లేక అన్నదాత నష్టపోతున్నారు పంట అంతా నూర్పిడి జరిగి ఇళ్లకు చేరింది. ఇళ్లలో దాచుకొనే మార్గం లేక రోడ్లపై ఖాళీ ప్రదేశాల్లో ఆరబోసారు. మండలంలోని మెట్టువారి పాలెంకు సంబందించిన ధాన్యం 12 నుండి కొనుగోలు చేస్తామని అధికారులు షెడ్యూల్ ఇచ్చారు. కొనుగోలులో కూడ సివిల్ సప్లయి అధికారులు మిల్లర్లకు అనుకూలంగా బస్తాకు 7 కేజీలు తారం తీసేవిధంగా షరతులు విధించారు. దానికి కూడా రైతులు అంగీకరించారు. కానీ ఇంతవరకు మెట్టువారిపాలెంలో కొనుగోలు ప్రారంభించలేదు 20 రోజుల నుండి రోడ్లపైన ఆరబోసిన ధాన్యం రాసులు మారిన వాతావరణంతో ఎప్పుడు వర్షం పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. దానిని ఆసరా చేసుకొని చిక్కిందే తడువుగా ప్రయివేట్ వ్యాపారులు బస్తా 1200లకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. ఎకరాకి 40 వేల దాకా పెట్టుబడి పెట్టారు. దిగుబడులు చూస్తే 15 నుండి 20 బస్తాలు మించి రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు కౌలు రైతు సంఘాల నాయకులు సోమవారం సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు మాట్లాడుతూ మెట్టువారిపాలెంలోనే బస్తాకు 7 కేజీల తారంతో సివిల్ సప్లయి అధికారులు మిల్లర్లకు అనుకూలంగా చెప్పిన షరతులకు అంగీకరించినప్పటికి కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి.శ్రీకాంత్, నీటిసంఘం మాజీ అధ్యక్షులు ఈదర సాంబశివరావు, మెట్టు పులోలయ్య, రైతులు పాశం హనుమంతరావు, నున్నా కోటేశ్వరరావు, కాద్ర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## బెట్టింగ్‌కు పాల్పడితే చర్యలు: ఎస్పీ

బాపట్ల, మేజర్ న్యూస్: క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ అనేది యువత భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది దాని వలన కలిగే అనర్థాలు, ఎదురయ్యే ఆర్థికపరమైన సమస్యల గురించి విద్యార్థులకు, యువతకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. గతంలో బెట్టింగ్‌కు పాల్పడిన వారిని, పాల్పడడానికి అవకాశం ఉన్నవారిని గుర్తించి బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బైండోవర్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్ లను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడినా, వాటిని నిర్వహిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112 లకు సమాచారం అందించాలన్నారు.



## పది పరీక్ష కేంద్రాల్లో డ్రోన్ కెమెరా పటిష్ట బందోబస్తు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త కోసం పరీక్ష కేంద్రాల్లో డ్రోన్ కెమెరా ద్వారా పటిష్ట బందోబస్తు నిర్వహించినట్టు ఎస్సై బి. జనార్ధన్ పేర్కొన్నారు. వీటిపై పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. ఎక్కడెక్కడ ఏం జరుగుతుందో ఈ కెమెరా ద్వారా తెలుసుకోవచ్చని ఎస్సై మరోసారి గుర్తుచేశారు.




## బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు: తాలూకా సిఐ అజయ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: యువత సెల్ ఫోన్‌కు బానిస కావొద్దు.. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తాలూకా సిఐ అజయ్ అన్నారు. మారుతున్నారు. అలాగే సెల్ఫోన్లో కొన్ని వందల బెట్టింగ్ యాప్స్, లింక్స్ ఉండటం వలన ఈజీగా మనీ వస్తుందని అపోహపడి వాటిల్లో డబ్బుల్ని ఇన్వెస్ట్ చేస్తూ వారి కష్టార్జితాన్ని వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఎవరూ కూడా ఇన్వెస్ట్ చేయకూడదని అలాగే వాటి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని లేదా 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లలో మొదటగా కొంత నగదు గెలిచినట్లుగా ఇస్తారు. ఆ తర్వాత పెద్ద మొత్తంలో మీ దగ్గర నుంచి కలెక్ట్ చేయడం లేదా బెట్టింగ్‌లో పెట్టే విధంగా చేయడం చేసి మిమ్మల్ని మోసం చేశారు. ప్రజలందరూ బెట్టింగ్ యాప్లను వాడడం, వాటిలో ఇన్వెస్ట్ చేయడం ప్రమాదకరమని సూచించారు.





# అర్జీదారుల్లో ఆనందం

## కలెక్టరేట్ 'మీకోసం'లో కొనసాగుతున్న భోజన వసతి

### అర్జీదారులతో కలిసి భోజనం చేసిన డిఆర్వో ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు కలెక్టరేట్లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమానికి వచ్చే అర్జీ దారులకు గత సోమవారం నుండి భోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్‌లు నిర్వహించే హరే కృష్ణ మూవ్మెంట్ వారితో భాగస్వామ్యం అయ్యి ఉచితంగా భోజన ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సోమవారం జరిగిన కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి బ్రంగిచిన ఓబులేసు స్వయంగా అర్జీదారులకు అన్నం వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేసి పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కంభం యూనిట్ వెంకట శివరామిరెడ్డి, పి.జీ.ఆర్.ఎస్ ఆడిట్ సూపరింటెండెంట్ మధుసూదనరావు పాల్గొన్నారు.

# 'ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి'

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కుటుంబ సాధికార సారథులు పని చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో త్రిపురాంతకం మండలం టీడీపీ నాయకులకు, కుటుంబ సాధికార సారథులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కెఎస్ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కుటుంబ సాధికార సారథులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కేడర్‌కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారథి కృషి చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సారథులు ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే



కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేసి ప్రజల్లో చైతన్యం నింపి జరగనున్న ప్రతి ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురంతకం మండల టీడీపీ కన్వీనర్ మేకల వలరాజు, నాయకులు నాసర్ రెడ్డి, మోటుగట్ల శ్రీనివాస్ రెడ్డి, అల్లూర్ రెడ్డి, ఏడుకొండలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల రూరల్ నియోజికవర్గం పిఎంఅజయ్‌కి సంబంధించి సబ్సిడీ రుణాల పంపిణి కార్యక్రమం చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతులు మీదగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా 12 మంది సభ్యులకి రూ.20లక్షలు చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ఇలాంటి సబ్సిడీ రుణాలు, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేసే పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ-వెలుగు బాపట్ల క్లస్టర్ కోఆర్డినేటర్ సుబ్బారావు, ఉన్నతి అధికారి ఫణి, చీరాల ఏపీఎం కడెం మధుసుధానరావు, వేటపాలెం ఏపీఎం కాటి అంజిబాబు, సీసీలు వి.ఓ.ఏ లు పాల్గొన్నారు.



# 27న ఢిల్లీ ఎఐసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం



దిశ నిర్దేశం చేయనున్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ

విలేకరుల సమావేశంలో షేక్ సైదా ఏపిసిసి అధికార ప్రతినిధి, డిసిసి అధ్యక్షులు ప్రకాశం జిల్లా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీ ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం జరగనున్నట్లు ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై, భవిష్యత్తు కార్యాచరణ పై ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితర జాతీయ నాయకులు పాల్గొని దిశ నిర్దేశం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు చీమకుర్తి పట్నంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి నాయకత్వంలో నూతనంగా ఎన్నికైన జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాజరు కానున్న ఈ సమావేశంలో సంస్థాగత నిర్మాణం భవిష్యత్ కార్యాచరణపై సమగ్రమైన చర్చ జరుగుతుందని, దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి ఈసమావేశం ఒక మైలురాయిగా నిలబడుతుందని షేక్ సైదా అన్నారు. రాష్ట్రం నుండి ఈ సమావేశానికి హాజరయ్యేందుకు జిల్లా అధ్యక్షులు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్నద్ధమవుతున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను దేశ రాజధాని ఢిల్లీకి పిలిపించి నూతనంగా నిర్మాణం చేసిన ఎఐసిసి కార్యాలయం ఇందిరా భవన్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే జిల్లా మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాన్న ఈనెల 27 తేదీ మధ్యాహ్నం 1.గంట కల్లా ఏఐసిసి కార్యాలయంలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు లేవు: ఎంపిడిఓ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని రామాంజనేయ పురం గ్రామంలో సోమవారం ఎంపీడీవో కుసుమకుమారి పర్యటించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయి అంటూ వచ్చిన ఫిర్యాదు ఆమె కొట్టిపారేశారు.ఈ మేరకు ఉపాధి హామీ కూలీలతో కుసుమకుమారి మాట్లాడారు ఉపాధి హామీ పనులు సక్రంగానే జరుగుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేవు అని కూలీలు అన్నారు.ఈ ఉపాధి హామీ పనులు ఉండడం వలన మాకు చాలా ఆనందంగా ఉందని కూలీలు హర్షం వ్యక్తం చేశారు. పని దినాలు కూడా పెంచేలా చేయాలని ఎంపీడీవోతో అన్నారు. అయితే ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని ఎంపీడీవోకు వివరించారు. నిబంధన ప్రకారం ప్రతి ఒక్క కూలికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో కుసుమ కుమారి చెప్పారు. ఎవరికి కూడా ఎటువంటి ఇబ్బంది అయినా సరే చూస్తూ ఊరుకోమని తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి అపోహలు తీసు కువచ్చిన వారిని కూడా ఊరుకోమని ఈ ఉపాధి హామీ పనుల్లో రాజకీ యాలు చేయొద్దని మరొకసారి తెలియజేశారు. ఫిర్యాదు ఇచ్చినవాళ్లు ఈరోజు రాకపోవడం గమనార్హంగా ఉంది కావాలనే ఒకరి మీద బురద జల్లే వ్యవహారం చేయవద్దని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కుసుమ కుమారి, ఏపీఓ రమాదేవి, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మందా ఆంజనేయులు, గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# అధికారుల సమీక్ష సమావేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి అధ్యక్షతన 2023-24 సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనుల సామాజిక తనిఖీలు సంబంధించి అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, సర్వ శిక్ష అభియాన్ పనులు మీద అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది, ఏపీవో సుభాషిని, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# రాజుకి ఉత్తమ సేవ అవార్డు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మారెళ్ల పి.హెచ్.సిలో రాజుకి ఉత్తమ సేవ అవార్డు వరించింది. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా మారెళ్ల పీహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఎ.రాజుకి క్షయ నివారణ సేవలు అందించినందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, రిమ్స్ ఛాతి విభాగాది పతులు అభినందిస్తూ బెస్ట్ సర్వీస్ సర్టిఫికెట్ అందించారు. పీహెచ్.సి మారెళ్ల వైద్య సిబ్బంది వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ బి.మధుశంకర్, సిబ్బంది అభినందించారు.



## పారిశుద్ధ్య పరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం నూతనంగా కొనుగోలు చేసిన బుల్ కంపెనీ కి చెందిన బుల్ డోజర్, 3 ట్రాక్టర్లను శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల పట్టణాన్ని దోమల రహిత మున్సిపాలిటీగా తయారు చేస్తామన్నారు.ప్లాస్టిక్ రహిత బాపట్ల గా తయారు చేసుకోవడానికి ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వ్యాపారం చేసే వ్యాపారస్తుల ఇక మీద కూడాను ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఒక సుందర బాపట్ల, ఒక దోమల రహిత బాపట్ల, ఒక ఆహ్లాదకరమైన బాపట్ల ను తయారు చేసుకోవడానికి ముందుకు వెళతామన్నారు. రాబోయే రోజుల్లో ఒక మంచి బాపట్ల తయారు చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత గ్రామ పంచాయితీలకు లోహపు గాంధీ విగ్రహం



బాపట్ల, మేజర్‌న్యూస్: మార్చి 24 2025 ప్రపంచ క్షయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశా మందిరంలో ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా జిల్లాలో 27 టీబి రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటికి సిల్వర్, బ్రాంజ్ గాంధీ విగ్రహాల ను డిపిఓ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్త కలక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిఎల్ఎటిఓ సాదిక్, యూ పి హెచ్ సి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు.

## యువత బెట్టింగ్ యాప్‌ల భారిన పడొద్దు: ఎస్సై పి.అనిల్‌కుమార్



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో యువత ఆన్లైన్ జూదానికి అలవాటు పడి, బెట్టింగ్ యాప్ లను ఉప యోగించి లక్షల రూపాయలు పోగొట్టు కుంటున్నారని, ఇంట్లో వాళ్ళకు తెలియకుండా క్రెడిట్ కార్డులు, ఆన్లైన్ చీటీల ద్వారా అప్పు చేసి వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై శ్రద్ధ వహించి ఇలాంటి వాటి బారిన పడకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఐపీఎల్ నేపథ్యంలో బెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దారవీ డు మండల ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. పెద్దారవీడు మండల పరిధిలో బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్లైన్ బెట్టింగ్లు, గుంపులు, గుంపులుగా కూర్చొని సెల్ చూస్తూ బెట్టింగ్‌లు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడడమే కాకుండా, డబ్బులు పోగొట్టుకుని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్య లకు పాల్పడుతున్నారన్నారు. చుట్టుపక్కల ఇళ్లలో గానీ, షాపుల్లో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలని ఎస్సై తెలిపారు.

# వైభవంగా గంగమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సంధర్భంగా సోమవారం విశేషపూజలు నిర్వహించి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణను పూలమాలలు, మామిడి తోరణాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా ఉదయం గంగమ్మతల్లి అమ్మవారికి అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి విశేషపూజలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా కళశస్థాపన పూజలు చేసి ఉభయదాతలచే విశేష హోమపూజలు నిర్వహించి తదుపరి మేళతాళాలు భక్తుల హర్షధ్వానాల మధ్య పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దేవస్థానం కమిటీ అధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, ఎంపిటిసి జిల్లావైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల ప్రభావతి గురవయ్య, దేవస్థానం కమిటీ పెద్దలు మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు)పులిమి ఆదినారాయణ, నన్నసాని యయ్యాద్రి కుటుంబ సభ్యులు, ఇండ్ల బాలయ్య, దిబ్బమడుగు శ్రీనివాసులు, కమ్మనేతి వెంకటేశ్వర్లు, ఏ.రమణయ్య, నన్నసాని గుంటయ్య, నన్నసాని బ్రదర్స్, అలా బ్రదర్స్, పలువురు దేవస్థానం నిర్వాహకులు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ శిక్షణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలలో గల అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం మండల కేంద్రంలో పోషన్ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రాజెక్టు సీడీపీఓ పి.సరోజిని పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వెలిగండ్ల సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ మహిళా మరియు సంక్షేమ శాఖ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషన్ భీ పడాయి భీ కార్యక్రమాన్ని ప్రారంభించారని శిక్షణా కార్యక్రమము నేటి నుండి మూడు దినాలు కొనసాగుతుందని పోషణతో పాటు విద్య బాల్య సంరక్షణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించుటకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ విజయలక్ష్మి, సుమతి, కృపావరం, పద్మజ, శామ్యూల్ గెర్షోము, రసూల్ పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిఐ భీమానాయక్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పోలీసు స్టేషన్‌ను పామూరు సిఐ భీమానాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి స్టేషన్ నందు నమోదు అయిన కేసుల వివరాలు పెండింగులో ఉన్న కేసులు మండలంలో శాంతిభద్రతల పరిస్థితి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో శాంతిభద్రతల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ప్రస్తుతం క్రికెట్ సీజన్ ప్రారంభమైనందున క్రికెట్ బెట్టింగ్ గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించి యువకులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని మత్తుపదార్ధాల వలన కలిగే నష్టాలను ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి వహించి కఠినచర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా వ్యవహరించి వీలున్నంత మేరకు కేసులు రాజీమార్గంలో పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని ఫ్రెండ్లీపోలీస్ కు సిబ్బంది నిదర్శనంగా నిలవాలని సిఐ స్థానిక పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ భీమానాయక్, ఇంచార్జి యస్ఐ ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వై.ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# శక్తీ బృందాలు సెల్ఫ్ డిఫెన్స్‌పై విద్యార్థినులకు అవగాహన




మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆత్మ రక్షణపై ప్రతి ఒక్క విద్యార్థినికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం శక్తి బృందాలు సిబ్బంది శామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు శక్తి యాప్ ప్రయోజనాలు తెలియజేసి ఆత్మరక్షణ గురించి నిపుణులైన శిక్షకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి సమాజంలో మహిళలు అనేక సవాలను ఎదుర్కొంటున్నారని మహిళలపై దాడి జరిగే సమయంలో రక్షించుకోవడం చాలా అవసరమని, ఇందు నిమిత్తం సెల్ఫ్ డిఫెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సెల్ఫ్ డిఫెన్స్ ప్రతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి బృందాలు సిబ్బంది తెలియజేశారు. ప్రతి విద్యార్థిని ఫోన్లో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసి ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులు సహాయ సహకారాలు పొందగలరని తెలియజేశారు. ఎస్ఓఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారని విద్యార్థులకు తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్నిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఈపిఓఆర్డీ టి.సుకుమార్ అధ్యక్షతన జరుగుగా ఏకగ్రీవంగా అధ్యక్షులు యం.బాలకృష్ణను, ఉపాధ్యక్షులుగా కె.సుభాకర్, సెక్రటరీగా యం.అనూష, ట్రెజరర్‌గా జి.శ్వేతను ఏనుకున్నట్లు పంచాయితీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రామాంజనేయ రెడ్డి, కాలంగి శ్రీనివాసులు, జె.పద్మ, పిన్నిక గోపి, సంగ మహేష్, ఓబుల్ రెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలు పరిశీలన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పరీక్షా కేంద్రాలను పరిశీలించిన దోర్నాల విద్యాశాఖ అధికారి ఎంఈఓ 2 కొండలరావు, ఎస్సై వి.మహేష్ పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సోమవారం దోర్నాల ఎస్సై వి.మహేష్ పరిశీలించారు. పబ్లిక్ పరీక్షలు నేపధ్యంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై వి.మహేష్. తెలిపారు.

## కోటా నరసింహులు ప్రధమ వర్ధంతిలో అన్నా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం తిమ్మాపురం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటా నరసింహులు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు పాల్గొని కోటా నరసింహులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు టిడిపి, కే.ఎస్.ఎస్ సమావేశం



దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివసదన్‌లో మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన దోర్నాల మండలంలోని కుటుంబ సాధికార సారధి సమావేశం కలదని టిడిపి మండల అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి తెలిపారు. దోర్నాల మండలంలోని క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల గవర్నమెంట్ హాస్పటల్. ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ వైద్య సంజీవ్ అధ్యక్షతన ర్యాలీ, టీబి గురించి అవగాహన సదస్సు జరిగింది. సూపర్డెంట్ డాక్టర్ సంజీవ్. మాట్లాడుతూ ప్రజలు ధూమపానానికి మద్యపానానికి దూరంగా ఉండాలని, గుట్కా కైనీలు నమలవద్దని అన్నారు. ఒకవేళ టీబి జబ్బు ఉన్నట్ల యితే గవర్నమెంట్ హాస్పటల్ నందు ఆరు నెలల ఉచితంగా మందులు అందజేస్తారు. ఈ మందుల ద్వారా టీబి వ్యాధిని నివారించుకోవచ్చు అని తెలియజేశారు. డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ టీబీ వ్యాధి ఒకరు నుండి ఒకరికి గాలి ద్వారా చోకుతుంది మాస్కు ధరించాలని తెలియజేశారు. టీబీ పేషెంట్లకు మందులతో పాటు ప్రతినెల 1000 రూపాయలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైద్య సంజీవ్, డాక్టర్ మెర్సీ ప్రియాంక, డాక్టర్ కళా సంధ్య, డాక్టర్ మౌనిక, టీబి సూపర్వైజర్ వెంకటరమణ, చింతల హాస్పటల్ సిహెచ్ఓ మంత్రు నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆరోగ్య మిత్రులు మందగిరి చంద్రశేఖర్, సంగటి మణికుమార్, తనుజ, ఫార్మటిస్ట్ పిచ్చి రెడ్డి, సచివాలయం హెల్త్ వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆశ వర్కర్లు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ వర్కర్లకు పోషణ్ బీ, పడాయ్ బీ పై శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీమకుర్తి, రామతీర్థం సెక్టార్లకు సంబంధించిన 52 మంది అంగనవాడి వర్కర్లకు పోషణ్ బీ, పఢాయ్ భీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషన్ భీ, పఢాయ్ భీ చొరవ ద్వారా పాటిస్తున్న తాజా పద్ధతుల గురించి అవగాహన పెంచడం, ఈ చొరవ లక్ష్యం అని అన్నారు. 0-3 సంవత్సరాలు పిల్లలకు నవచేతన, 3-6 సంవత్సరాల పిల్లలకు ఆధార్ శిల గురించి, 3 సంవత్సరాలలోపు పిల్లలకు, బిడ్డ పుట్టినప్పటి నుండి బిడ్డ కదలికల్లో మార్పులు, ప్రేరణ ఇవి గమనించటం ద్వారా పిల్లల్లో అనారోగ్య సమస్యలు, పోషకాహార లోపం, చిన్న వయస్సులో వికలాంగత్వాన్ని గుర్తించ వచ్చునన్నారు. 3-6 సంవత్సరాల లోపు పిల్లల్లో స్వేచ్ఛ సంభాషణ, సమగ్రాభివృద్ధి మరియు ప్రీస్కూల్ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు, బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. బ్రహ్మయ్య, చీమకుర్తి సెక్టార్ సూపర్వైజర్ కే. రామలీల, రామతీర్థం సెక్టార్ సూపర్వైజర్ కే దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సూపర్‌వైజర్‌గా టి.మాణిక్యమ్మకు సేవా అవార్డు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉత్తమసూపర్ వైజర్‌గా టి.మాణిక్యమ్మ సేవా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సోమవారం గుంటూరు జిజిహెచ్ లోని సుశ్రుత మీటింగ్ హాల్లో ప్రపంచ క్షయ నియంత్రణ దినోత్సవ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయ లక్ష్మి, క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వెనిగండ్ల పీహెచ్ సీలో హెల్త్‌సూపర్ వైజర్‌గా తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ, ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు తీసుకొస్తూ సేవా తత్పరత కలిగిన హెల్త్ సూపర్ వైజర్ టి. మాణిక్యమ్మ ఉత్తమ హెల్త్ సూపర్ వైజర్ అవార్డుకు ఎన్నికైయ్యారు. ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు.

## నేరస్తుల కదలికలపై పోలీసుల ప్రత్యేక నిఘా

పొదిలి, మేజర్‌న్యూస్: నేరస్తుల కదలికలపై పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా సోమవారం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో నేరస్తులు ,అనుమానితులు గుర్తుతెలియని వ్యక్తుల కదిలికలను తెలుసుకొనేందుకు ఫింగర్ ప్రింట్స్ డివైస్ ద్వారా పరిశీలించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జాకీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**– మీకోసంలో డిఆర్వో ఓబులేసు అధికారులకు ఆదేశం –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు అధికారులకు సూచించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చు అర్జీదారులకు పోయిన సోమవారం నుండి భోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్‌లు నిర్వహించే హరే కృష్ణ మూవ్మెంట్ వారితో భాగస్వామ్యం అయ్యి అర్జీదారులకు ఉచితంగా భోజన ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు స్వయంగా అర్జీదారులకు అన్నం వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేసి పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 292 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు పోషణ బీ పడాయి బీపై శిక్షణ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కాపురం ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిసి సిడిపిఓ బి.సుశీల దేవి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు పోషణ భి పడాయి బి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బి.సుశీలదేవి మాట్లాడుతూ సంపూర్ణ పోషకాహారం, చిరుధాన్యాల ఆవశ్యకత ను గుర్తించి వివరించడం జరిగిందని, 0-6 సంవత్సరాల వయసు గల పిల్లలకు పోషణ, పూర్వ ప్రాథమిక విద్యకు శిక్షణ గురించి, పోషకాహార లోపాల పిల్లలను ఏ విధంగా గుర్తించాలి, వారికి ఏ విధమైన పౌష్టికాహారం అందించాలి, వారి తల్లిదండ్రులకు ఏ విధంగా అవగాహన కల్పించాలి, వారి పట్ల ఎటువంటి శ్రద్ధ తీసుకోవాలి అని, పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల ప్రాముఖ్యత గురించి, పిల్లలకు ఒకే రకమైన పౌష్టికాహారం కాకుండా వైవిధ్యమైన పౌష్టికాహారం అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి, ఎం.బుజ్జి, అరుణ కుమారి, రవి కుమారి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కందుల మద్దతు ధరపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కందులను క్వింటాలుకు 7550 రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్క్ ఫెడ్ సంస్థ కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని నల్లమడుగుల గ్రామంలో కందుల మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో పెదగోగులపల్లె రైతుసేవా కేంద్రంలో కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు మద్దతుధర 7550 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించినట్లు దళారులను నమ్మవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని నాలుగురోజుల్లో తమ ఖాతాలలో నగదు జమచేయడం జరుగుతుందని అదేవిధంగా కందులు అమ్మకానికి పంటనమోదు చేసుకుని ఉండాలని కందులు విక్రయానికి సీఎం యాప్ నందు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, ఎంపిఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది విజయ్, రైతులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం: ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25వ తేది మంగళవారం ఉదయం పదిన్నర గంటలకు స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు అమూల్య అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడునని స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్నందున సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా ప్రాదేశికసభ్యులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని తెలియజేశారు. ప్రాముఖ్యంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు గత సమా వేశంలో సభ దృష్టికి ఏవైతే సమస్యలు తీసుకువచ్చారో ఆ సమస్యలను ఎంత మేరా పరిష్కరించారు. వాటి ప్రోగ్రెస్‌ను సమావేశంలో వివరించాల్సి ఉంటుంది, పూర్తి నివేదికలతో తప్పక అధికారులందరూ హాజరు కావాలని, నివేదికలను ముందుగానే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా అధికారులు అనుమతి లేకుండా గైర్హాజరైనట్లయితే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## 25, 26 తేదీల్లో ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులోని గ్రామ సచివాలయంలో ఈ నెల 25, 26 తేదీన కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ నమోదైన ఆధార్ కార్డు లేనివారు, 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాల, బాలికలు, ఇంటి చిరునామా, మొబైల్ నెంబరు, ఫోటో మార్చుకోవాల్సిన వారు, వేలిముద్రలు తదతర వాటికి కోసం ఆధార్ నమోదు చేసుకున్న తరువాత ఒక్కసారి కూడా ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోని వారు చేయించుకోవాలని ఆయన కోరారు.



## రంజాన్ సామూహిక ప్రార్ధనల కోసం సిద్ధం చేస్తున్న ఈద్గా ప్రాంగణం

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు నిర్వహించేందుకు ఈద్గా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులను ఆదేశించారు. ఆ మేరకు సోమవారం ఈద్గా, స్మశాన వాటిక ప్రాంగణాన్ని పారిశుద్ధ కార్మికులు శుభ్రపరిచారు. ఆయా పారిశుద్ధ కార్యక్రమాలను ఈద్గా కమిటీ కార్యదర్శి షేక్ రసూల్ మొహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాషలు దగ్గరుండి పర్యవేక్షించారు.

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక ప్రార్ధన నిర్వహించేందుకు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి ఈద్గా ప్రాంగణాన్ని శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి మండల ముస్లిం ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంచార్జ్ గ్రామాలలో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పంచాయతీ కార్యదర్శులు ఇన్చార్జి గ్రామాలు బాధ్యతలు తీసుకున్న పంచాయతీ కార్యదర్శి ఇంటి పనులు మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం పూర్తి చేయించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఈవోఆర్‌డి కార్యాలయంలో ఇన్చార్జ్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మండలంలో పంచాయతీ కార్యదర్శులు కొలత ఉండటం వల్ల రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులను కొన్ని గ్రామాలకు ఇన్చార్జిలు అప్పగించడం జరిగిందన్నారు. వీటిపై నిర్లక్ష్యం వహించకుండా ఇంటి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు అశోక్ కిషోర్ పాల్గొన్నారు.

## రేపటికి వేలంపాట వాయిదా ముని్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘము నకు చెందిన దినవారి మార్కెటు మరియు జంతు వధశాల, రుసుములు 2025-26 సంవత్సరమునకు అనగా తేది 01.04.2025 నుండి తేది 31.03.2026 వరకు వసూలు చేసుకునే హక్కు తేది. 24.03.2025/ సోమవారం ఉదయము 11.00 గం!!లకు జరగవలసిన బహిరంగ వేలంపాటకు పాటదారులు ఎవ్వరు రానందున వేలంపాటలను వాయిదా వేయుట జరిగినది.

సదరు వేలం పాటలను తిరిగి తేది 26.03.2025 సాయంత్రం 3.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలం పాటలో ఆసక్తి గలవారు పాల్గొనవచ్చునని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.





# అవగాహనతోనే టిబి అంతం

## ఒంగోలులో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: అవగాహనతోనే టిబి అంతం చేయవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ బెజవాడ శ్రీవాణి ఆధ్వర్యంలో ఘనంగా ఒంగోలు ర్యాలీ, సమావేశం జరిగింది. ఈ ర్యాలీ ప్రకాశం భవనం నుండి జిజిహెచ్ వరకు కొనసాగిన ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిజిహెచ్ లెక్చర్ జెలరీ మీటింగ్ హాల్‌లో క్షయ వ్యాధి దినోత్సవం గురించి సమావేశం జరిగింది. డిఎంహెచ్‌వోతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జమున, డిప్యూటిసూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, జిజిహెచ్ సిఎస్ఆర్ఎంవో డాక్టర్‌మాధవి లతా,పల్మోనోలోజి విభాగం హెచ్‌వోడి డాక్టర్ రంజిత్ బాషా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబ శివ, జనరల్ మెడిసిన్ హెచ్‌వోడి డాక్టర్ ప్రభాకర్, జిల్లా ఎన్విబిపి కోఆర్డినేటర్ డాక్టర్ నలిని, డిఐవో డాక్టర్ పద్మజ, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, ఏఆర్‌టి డా. సఖిబ్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ పల్మోమాలజిస్ట్ డాక్టర్ జహంగీర్ సుల్తాన్, అరవిందహాస్పిటల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ భాను తేజా, జిల్లా డిపిఎం (ఎయిడ్స్) కిరణ్‌లు పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ బెజవాడ శ్రీవాణి మాట్లాడుతూ 96 మైక్రోస్కోపీ సెంటర్లు, 33 అర్టి పిసిఆర్ సెంటర్లు, 2 సిబిఎన్ఏఏటి సెంటర్లు ద్వారా ప్రీసెంప్టివ్ టిబి కేసులును టెస్ట్‌లు చేసి తద్వారా కొత్త కేసులు కనుగొంటున్నామని చెప్పారు. అలాగే ఫీల్డ్ లెవల్‌లో ఎంఎల్‌హెచ్ పిలుకి నెలాకి 10చొప్పున ఏఎన్ఎంలుకి 3 చొప్పున ఆశా కార్యకర్తలుకి 2 చొప్పున, ఆక్టివ్ కేసు ఫైండింగ్ ద్వారా లక్షణాలను కనుగొనడం, కనుక్కొని టెస్ట్‌లకీ పంపాలని టార్గెట్ చెప్పారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ పిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ టిబి అవేర్‌నెస్ గురించి సమాజిక బాధ్యతల గురించి చెప్పారు. ఎన్‌టిఈపి స్టాఫ్ డిపిసి రత్నకుమారి, డిపిఎస్ ఎన్. సురేష్ బాబు, పిపిఎం కోటేశ్వరరావు, ఎన్‌టిఈపి, ఎన్‌ఎల్ఈపి, ఏపిఎస్ఏసిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ రీడర్స్ సమస్య వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి డి. ఓబులేసుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థల్లో తక్కువ వేతనాలతో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ద్వారా పరిష్కార మార్గానికి పంపాలలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కే సిద్దయ్య. ఒంగోలు డివిజన్ కార్యదర్శి సిద్దయ్య కనిగిరి డివిజన్ అధ్యక్షుడు పి. పిచ్చయ్య దర్శి డివిజన్ నాయకుడు, మస్తాన్ వలి, నాగార్జున రెడ్డి, మధు కుమార్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటిపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీకి సంభంది ంచిన నిధులను పోలీస్ స్టేషన్లు, హాస్టళ్లు తదితర వాటికి కేటాయించకుండా ప్రజలకు అవసరమైన వాటికీ మాత్రమే ఖర్చు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన 2025-26 బడ్జెట్ సమావేశం సోమవారం జరిగింది. ఈసమావేశానికి మాజీ అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి హాజర య్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ నిధులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలు, జవాబులు, పరిష్కారం వంటి వాటికి సంభందించి మినిట్స్ మేయింటింగ్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బడ్జెట్ కు సంబంధించి అజెండా తయారు చేసేటప్పుడు సభ్యులతో చర్చించి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డి గెలుపొందడం మున్సిపాలిటీలో అభివృద్ధికి ఆశలు చిగురిస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, వీధిలైట్లు వేయాలని, తాగునీరు సక్ర మంగా సరఫరా చేయాలని కోరారు. కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని మీ హయాంలో నైనా వార్డుల్లో స్థిరమైన అభివృద్ధికి బాటలు వేసి సుస్థిర పాలన అందించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోషఫ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## మహాసభ లోగోను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య




ఒంగోలు, మేజర్‌న్యూస్ : తిరుపతి నగరంలో మే 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 17వ జాతియ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగోను ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో మే 15 నుంచి 18 వరకు అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు యం.యల్ నారాయణ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో దేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఒక ప్రభుత్వ రంగ సంస్థను కూడా నెలకొల్పలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణానిధి ప్రభాకర్ నాయకులు రాంబాబు గులాం, నాగరాజు, సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, రామాంజి పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు: ప్రొ. డి.వి.ఆర్.మూర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు గణనీయంగా పెంపొందుతాయని ఆంధ్రకేసరి యూని వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. స్థానిక ఏ.కే.యూ సమావేశపు హాలు నందు సోమవారం ఉదయం వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా జరిగిన ఎన్.ఎస్.ఎస వాలంటీర్ల సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఏ వృత్తినైనా నిబద్ధతతో చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగంగా నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, ప్రొఫెసర్ నిర్మలా మణి వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఎన్.ఎస్.ఎస. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస. సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా స్వర్ణగీత



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా ప్రముఖ వైద్యులు, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత నియ మితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నడూ ఒమ్ము చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా డాక్టర్ స్వర్ణ గీత నియామకం పట్ల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు : ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 81 ఫిర్యాదులు అందాయి. జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. నిర్ణిత సయమంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని, అలాగే పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుంటుంబ సమస్యలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పియస్ సీఐ సుధాకర్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహసిల్దారు సుశీల పేర్కొన్నారు. సోమవారం తహ సిల్దారు కార్యాలయం,సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో, గంగోత్రి వాటర్ ప్లాంట్ అధినేత పాముల అనిల్ సహకారంతో తాసిల్దార్ కార్యాలయము, వైద్యశాల ప్రాంగణాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.తహసిల్దారు సుశీల, వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ లు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా తహసిల్దారు సుశీల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గంగోత్రి యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. పాములు అనిల్ పదివేల రూపాయలు మొక్కలు నాటే కార్యక్రమానికి సహకారాన్ని అందించారని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా అనిల్ ని అభినందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: దేశ కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన యువకిషోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మార్కాపురం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక మూడవ వార్డు నందు భగత్ సింగ్ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డీకేఎం రఫీ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఖాళీ ఉద్యోగాల కోసం, విద్యా వైద్యం కార్పొరేటి కరణకు వ్యతిరేకంగా , అన్నిటిలో సమాన అవకాశాలు అందించెందుకు కృషి చేసే ఉద్యమాలు నిర్వహించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్ని, దేవరాజ్ అభిషేక్ , శేఖర్, చెన్నయ్య, ఏసేబు, అశోక్, రాజబాబు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు వినతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ బుర్రి చంద్రశేఖర్‌కు పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు యం.బాలకృష్ణ పంచాయితీ కార్యదర్శులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం సాధారణ పరిపాలన బాధ్యతలు కాకుండా, అనేక సర్వేలు, రెవిన్యూ సంబంధిత రెవిన్యూ సదస్సుల పరిష్కారం కూడా సంబంధం లేని పంచాయతీ కార్యదర్సులకు అప్పజెప్పడంతో పని ఒత్తిడి పెరిగి మానసికంగా ఇబ్బంది గురి అయ్యి అనారోగ్య బారిన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ జూపి పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.సుభాకర్, సెక్రెటరీ యం.అనూష, ట్రెజరర్ జి.శ్వేత, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

## సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ రవీంద్రారెడ్డికి వినతి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మా భూమిని మాకు ఇప్పించండి అని యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ కాలానికి చెందిన తూమాటి సాలమ్మ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో రవీంద్రా రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. తూమాటి పెద్ద పాపయ్య తండ్రి చిన్న సుబ్బయ్యకు సంబందించిన సర్వే నెంబర్ 28లో 4.50 సెంట్ల భూమిని ప్రభుత్వం 1979 లో పట్టా మంజూరు చేసింది. వైసీపీ మాజీ మంత్రి ఆదిములపు సురేష్ కబ్జా చేసి వారి లీడర్‌లకు అప్పజెప్పిన మా పొలం భూమిని మాకిప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అయితే మా కుటుంభం ఆ భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఈ భూమిని గత వైసీపీ మాజీ మంత్రి ఆదిములపు సురేష్ కీలక పాత్ర వహించి మా పొలం భూమిని అక్రమంగా కబ్జా చేసి ఇదే యర్రగొండపాలెం వైసీపీ లీడర్లకు కోతమాసు సురేష్, మొఘల్ కరిముల్ల, గోగిరెడ్డి అంకమ్మ లకు ఒక ప్రణాళిక ప్రకారం అక్రమంగా కట్టబెట్టియున్నాడు. కోతమాసు సురేష్, మొఘల్ కరిముల్ల అను వీరిద్దరూ పథకం ప్రకారం రైతులు పొలాలకు వెళ్ళుటకు వీలుగా సొంత ఖర్చులతో వంతెనను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వాన్ని, మమ్ములను మోసగించి మీ పొలాలు ఎక్కడికి పోవు రస్తా కోసమే వంతెనను నిర్మిస్తున్నామని మమ్ములను మబ్బే పెట్టి మా భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారు. దీనికి సంబంధించి అప్పటి ఇంచార్జీ తహాశీల్దార్ వాడాల వీరయ్య, మండల సర్వేయర్ సురేష్ ఇద్దరు కలసి మీ పొలం పట్టాలను పరిశీలన కొరకు తీసుకురమ్మని చెప్పారు. అయితే వారి మోసపూరిత మాటలను మేము నమ్మి మా ఒరిజనల్ భూమి పట్టాను వారికి ఇచ్చాము. వారు ఆ పట్టా తీసుకొని మాకు తిరిగి ఇవ్వలేదు. ఈ విషయం మీద పలుమార్లు రెవెన్యు ఆఫీస్ చుట్టూ తిరిగినా మా ఒరిజనల్ పట్టాలు తిరిగి అడిగిన బెదిరింపులకు పాల్పడి మీకు భూమి లేదు ఏ పట్టా లేదు మీ దిక్కున్నచోట చెప్పుకోండి అన్నారు. మేము పలుమార్లు రెవెన్యు అధికారుల చుట్టూ తిరిగిన వారి అధికార ధన బలం ముందు మాకు న్యాయం జరగలేదు. మా భూమి అక్రమంగా కబ్జా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పిజిఆర్ఎస్ అర్జీలు శాశ్వత పరిష్కారం చూపాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. మార్చి 24 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కారం కోసం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళల పై అఘాయిత్యా లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6 న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600/- నగదు జరిమానా విధిస్తూ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామం, మండలంలోని మహా లక్ష్మి కాలనీ లో నివాసం ఉండే కత్తి శ్రీను (32 సం) కు తన భార్య అయిన కత్తి దుర్గ (30 సం) తో మనస్పర్ధలు ఉన్నాయి. అందువలన ఆమె తన భర్తతో విభేదించి తన పుట్టింటిలో తన తల్లి తండ్రులు మల్లవరపు అంజయ్య, రాఘవమ్మ లతో కలిసి తన బిడ్డలతో నివసిస్తుంది. ఈ మనస్పర్ధలు మనసులో పెట్టుకొని 2024 జూన్ 6న కత్తి శ్రీను చెట్లు నరికే కత్తితో ఆమె ఉన్న ఇంటిలోకి ప్రవేశించాడు. ఆమెతో గొడవ పెట్టుకొని మేడమీద, భుజాల మీద కత్తితో దాడి చేశాడు. ఆమె తీవ్ర రక్త గాయాలతో అక్కడే మృతి చెందింది. ఈ ఘటన పై మృతురాలు దుర్గ తల్లి మల్లవరపు రాఘవమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్ లో అప్పటి చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎమ్. శ్రీనివాస రావు కేసు నమోదు చేసినారు. అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. తదనంతరం దర్యాప్తు కొనసాగించిన ప్రస్తుత ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య భౌతిక సాక్షాదారాలను పరిశీలించి నిపుణులు ఇచ్చిన నివేదికను జతచేసి నేరం జరిగిన 6 నెలలలో దర్యాప్తు ముగించి సంబంధిత కోర్టులో 2024 సంవత్సరం డిసెంబర్ 27న అభియోగపత్రం దాఖలు చేసారు.కేసు విచారణకు వచ్చిన అనంతరం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి మార్గదర్శకత్వంలో జిల్లా పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారంగా హాజరు పరుస్తూ పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించి నిందితుడు కత్తి శ్రీను (32 సం) కు ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాములు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1600/-లు నగదు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నేరం జరిగిన 9 నెలలోనే అతి తక్కువ కాలంలో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని, సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు, ప్రస్తుత ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్స్ నాగేశ్వర రావు లను, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.



## గ్రామాలకు మౌలిక సదుపాయాలు

కర్లపాలెం, మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వంలో ప్రతి పంచాయతీ కి మౌళిక వసతులు చేకూరుతున్నాయని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం గ్రామ పంచాయితీ సర్వ సభ్య సమావేశం గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ లే అవుట్ లు వేయాలంటే భూమి కన్వర్షన్ చేయాలన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. భూమి కన్వర్షన్ కు మీ సేవా లో అన్ లైన్ చేస్తే తహాశీల్దార్ ద్వారా సర్వే చేయించి ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఫీజు చెల్లిస్తే కన్వర్షన్ సర్టిఫికెట్ అధికారులు ఇస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, షేక్ బాజి ,కార్యదర్శి సునీత వార్డు మెంబర్లు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పీజీఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ప్రజల నుంచి 170 అర్జీలు రాగా తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధిత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలి: ఎంబిఎఫ్ఎ ప్రెసిడెంట్



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌కు చెందిన వందల కోట్ల విలువ గల య. 39.99సెంట్లు ఎ.బి.ఎం ఆస్తులను దురాక్రమణ దారులు ఆక్రమిం చుకొని అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంలో మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జై దేవానందం ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా, అనుమ తులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించి, దురాక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని గౌరవ హైకోర్టు తీర్పు ఇచ్చిందని, రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు ఇప్పటికీ ఉత్తర్వులు అమలు చేయలేదని, ఇప్పటికై నా అధికారులు వెంటనే కోర్టు తీర్పు ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఏవో రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజే శారు. జే దేవానందంతో పాటు భూదాల ప్రేమ్ కుమా ర్, సంద్రపాటి జాన్ ప్రకాష్, పసుమర్తి సామ్యూల్ పాస్టర్ తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



## పరీక్షలను పగడ్బందీగా నిర్వహించండి: తహసిల్దార్

టంగుటూరు, మేజర్న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వాహకులకు తెలిపారు. మండల కేంద్రమై_న టంగుటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భాష్యం హైస్కూల్ వద్ద జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ముఖ్య నిర్వాహకులతో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల కేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయం అయ్యేంత వరకు బయటికి పంపించరాదని తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ముఖ్య నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలి: సిడిపిఓ



జరుగుమల్లి, మేజర్న్యూస్: గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టాలని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్లు ఎల్.విజయ, పి.భారతి ఆధ్వర్యంలో చేపట్టారు ఈ శిక్షణ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి ముఖ్యదిగా పాల్గొని ఈ యాప్ ద్వారా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వం ప్రాథమిక విద్యతో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నవ చైతన్య, ఆధార్ సిరా కార్యక్రమాలు భారతదేశంలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో నమోదైన మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆట ఆదరిత అభ్యాసన ద్వారా ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి వాటిపై కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు కేంద్రాల్లో విద్య అందిస్తున్నారని ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు మౌలిక సదుపాయాలు గురించి కూడా వివరించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ మరో రెండు రోజుల్లో ఉంటాయని కార్యకర్త తప్పనిసరిగా ఈ శిక్షలకు హాజరుకావాలని సిడిపిఓ కే.మల్లేశ్వరి తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే 'మీకోసం'



జరుగుమల్లి, మేజర్న్యూస్: ప్రజల సమస్య పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీకోసం కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ఎంవి రమణ మూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం చేపట్టారు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి ఏ శాఖకు సంబంధించిన ఆ సమస్యను అధికారులకు సిఫారసు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బి.జనార్ధన్, పిఆర్ జెఈ శేషగిరిరావు పాల్గొన్నారు.

# సిపిఎం గ్రామ సమస్యలపై ధర్నా



సంతనూతలపాడు, మేజర్న్యూస్: సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో వచ్చిన ప్రజల సమస్యలపై సోమవారం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సంతనూతలపాడు మండల సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల సమస్యలుపై ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా పేర్నమిట్ట పలు సమస్యలపై ప్రజలు సిపిఎం బృందానికి అర్జీలు సమర్పించారు. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు సిపిఎం పేర్నమిట్ట నాయకులు అన్నం వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెర్ణమిట్ట గ్రామం ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో చేరి నేటికీ 13 సంవత్సరాలు దాటుతున్న అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. పేర్నమిట్ట చెరువులో 193 ఎకరాలను సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్గా మార్చి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ముస్లింల స్మశానంలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలన్నారు. అనంతరం వారు ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, నగరపాలక సంస్థ ఇంజనీర్ చంద్రయ్యలకు సిపిఎం నాయకులు వినతి పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, కాలేశా, కే.రామకృష్ణారెడ్డి, టి.సుబ్బారావు, యు.రామకృష్ణ, బంకా పద్మ, జే.వీరనారాయణ, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేత నరసింహారావు గుండెపోటుతో మృతి



సంతనూతలపాడు, మేజర్న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్కు చెందిన దళిత నేత రేషన్ డీలర్ యంద్రపాటి నరసింహారావు (64)పై ఒకపక్క కూటమి ప్రభుత్వం, మరోక పక్క ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పదేపదే వేధించి ఈ మేరకు రేషన్ షాపుపై కేసు నమోదు చేసి రేషన్ డీలర్ను తొలగించడం వల్ల మానసిక శోభతో గుండెపోటుతో మృతి చెందాడని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకే సుబ్బారావు ఆరోపించారు. దళిత వర్గానికి చెందిన నరసింహారావుకు సోమవారం గుండెపోటు రావడంతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందారు. మృతి చెందిన నరసింహారావుకు ఒక కుమార్తె, కుమారుడు కలరు. నరసింహారావుకు సొంత గృహము కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలము నుండి రేషన్ షాప్ ద్వారా నరసింహారావు తన జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. అయితే నరసింహారావు డీలర్ షిప్ను కుట్రతో తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతినిధులు ఎన్ఫోర్స్మెంట్ అధికారులచే దాడులు చేయించి ఈ మేరకు కేసు నమోదు చేయించి రేషన్ షాపును తొలగించారని బిజెపి రాష్ట్ర నేత సంకేసుబ్బారావు ఆరోపించారు. దళిత నేత రేషన్ మాజీ డీలర్ నరసింహారావు మృతదేహానికి మంగళవారం సంతనూతలపాడులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సంతనూతలపాడు సర్పంచి దర్శి నాగమణి, పలువురు దళిత నేతలు నరసింహారావు మృతదేహాన్ని సోమవారం మధ్యాహ్నం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో సందర్శించారు.

# వ్యవసాయ అధికారులకు శిక్షణ తరగతులు



యర్రగొండపాలెం, మేజర్న్యూస్: పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాల రైతు సేవ కేంద్ర సిబ్బంది, వ్యవసాయ అధికారులకు హోమ్ కంపోస్టింగ్, పోషక, కిచెన్ గార్డెన్, మిద్దె తోటల పెంపకంపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నీరజ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీడి ఆర్సి ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ వివిధ రకాల కంపోస్టు పిట్లు తయారీ, మిద్దె తోటలు,తోటలు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. హైడ్రోఫోనిక్ కల్టివేషన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఎడిఎ జే.వెంకట్రావు, డిఆర్సి వ్యవసాయ అధికారులు వి.వెంకట శేషమ్మ, ఏ.శైలజరాణి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి, నాలుగు మండలాల వ్యవసాయాధికారులు శేషారెడ్డి, నీరజ, జవహర్ లాల్ నాయక్, నిర్మలాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నాలుగు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోలు వేగంగా నడుపరాదు

కనిగిరి, మేజర్న్యూస్: పట్టణంలోని గార్లపేట రోడ్డు, పాదిలి బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు ఎస్సై టి .శ్రీరామ్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటోల్లో వెనుక డోర్లు ఓపెన్ చేసి ఎక్స్ట్రా సీటింగ్ ఏర్పాటు చేయవద్దని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. .మితిమీరిన వేగంతో ఆటోలు నడిపి, ప్రయాణికులను ప్రమాదాలకు గురి చెయ్యొద్దని తెలియజేశారు.



## శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన భారీ చెట్టు, భారీగా ట్రాఫిక్ జామ్



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: దోర్నాల టూ శ్రీశైలం ఘాట్ తుమ్మల బయలు జంగిల్ సఫారీ వద్ద -చెట్టు రోడ్డుపై విరిగిపడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తుమ్మలబయలు జంగిల్ సఫారీ వద్ద ఈ ఘటన జరిగింది. దీంతో దోర్నాల వైపు సుమారు 5 కి.మీ శ్రీశైలం వైపు 5-6 కి.మీల పైగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉగాది పర్వదినం సందర్భంగా వందలాది వాహనాలు ట్రాఫిక్ జామ్ కావడంతో యాత్రికులు. భక్తులు త్రీవ ఇబ్బందులు పడ్డారు. కేవలం టూ వీలర్లు మాత్రమే వెళ్లే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు తెలిపారు. దోర్నాల ఎస్సై వి.మహేష్ సమాచారం తెలుసుకొని వెంటనేఏ ఎస్ఐ రమణారెడ్డి వారి సిబ్బందిని పంపి చెట్టును తొలగించడం జరిగింది. ట్రాఫిక్ను క్లియర్ చేయడం జరిగింది.



## స్మశానంకు బాట చూపించండి సార్

**- ఎమ్మార్వోకు మొరపెట్టుకున్న ఎస్సీ కాలనీ ప్రజలు**

జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని దావ గూడూరు గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలు స్మశానంకు బాట గతంలో ఉన్నప్పటికీ ఇప్పుడు ఒక వర్గం అటు రానీకుండా శవాన్ని తీసుకో పోనీకుండా అడ్డుపడుతున్నారని తమ సమస్యను సోమవారం మండల తాసిల్దార్ బి.జనార్ధన్ మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మార్వో మాట్లాడుతూ స్మశానం గతంలో నుంచి ఏ విధమైతే చేపడుతున్నారు. అలాగే చేపట్టాలని చట్టాన్ని విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అక్కడికి వెళ్లి పరిశీలిస్తామని ఆయన భరోసా కల్పించారు.

## ముళ్ళపొదలను తొలగింపు



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలం నాగరాజుపాలెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమా లలో భాగంగా సర్పంచ్ మస్తాన్ బి ఆధ్వర్యంలో పొక్లెయినర్ సహాయంతో నాగరాజుపాలెం-కోమలి రోడ్డు కిరువైపుల ముళ్ళపొదలను తొలగించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అధికారులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలోని లాకుల దగ్గర,ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఇరిగేషన్ శాఖా,డ్రైనేజి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కార్యాలయ ప్రతినిధి సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమూరు శాసన సభ్యులు ఆనందబాబు పాల్గొంటారన్నారు. కావున వేమూరు నియోజకవర్గ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీలు(డీసీ)లు,టీసీ లు,ప్రాజెక్ట్ కమిటీలు,వేమూరు నియోజకవర్గం పరిధిలో నాయకులు, కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మీ సమస్యలకు తెలియచేయవలసిందిగా కార్యాలయ ప్రతినిధి కోరారు.

## ఇఫ్తార్ విందులో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్న్యూస్: మైనార్టీ అధ్యక్షులు రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు తన స్వంత గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, కోమరోలు మండల అధ్యక్షులు వెంకట రామిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పవిత్రంగా పేర్కొనడం జరిగింది.

## చీమకుర్తి అభివృద్ధిపై చెరగని ముద్ర వేసిన వేమా యల్లయ్య




చీమకుర్తి,మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ స్వర్గీయ ''వేమా యల్లయ్య'' చీమకుర్తి అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారని ప్రముఖ వైద్యులు డాక్టర్ బంద జవహర్, చీమకుర్తి మండల వైసీపీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు కొనియాడారు. ఎల్లయ్య గారి వర్ధంతి సందర్భంగా చీమకుర్తి మండలం కె.వి పాలెం ప్రాథమిక పాఠశాలలో చీమకుర్తి జడ్పిటిసి ఎల్లయ్య తనయుడు వేమా శ్రీనివాసరావు, కుటుంబసభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల పూల మాలలు వేసి నివాళులర్పించి స్కూలు పిల్లలకు కావాల్సిన స్టడీ మెటీరియల్ అసెంబ్లీ నిర్వహణకు సౌండ్ సిస్టం బాక్స్ అనంతరం అల్పాహారం అందజేశారు. తదుపరి చీమకుర్తి మండలం వేమా ఎల్లయ్య నగర్ నందు ప్రాథమిక పాఠశాలకు బీరువా, పిల్లలకు వాటర్ బాటిల్ల పంపిణీ చేశారు. మండల వైసీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేమ ఎల్లయ్య చీమకుర్తి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేశారని ఆ దిశగా వారి కుమారుడు శ్రీనివాసరావు కూడా ఆ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి డిసి చైర్మన్ పాలడుగు వెంకట నారాయణ సర్పంచ్ బక్క శ్రీనివాస్ రావు ఎంపీటీసీ సురేష్ అశ్విని బూదవాడ సర్పంచ్ మరియమ్మ పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వృద్ధులు ఆశ్రమానికి బియ్యం అందజేత



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని గణేశ్వర పురంకు చెందిన పి.రామయ్య ప్రథమ వర్ధంతి సంద ర్భంగా దర్శి శ్రీ శిరిడి సాయిబాబా వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు పండ్లు, బన్ రొట్టె 50 కేజీల బియ్యం ఆశ్రమమునకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు పి.నాగేశ్వరరావు, టిడిపి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్లు, వాటర్ బాటిల్స్ బహుకరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కీ.శే పోతిరెడ్డి సుధీర్రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా పెద్ద ముప్పళ్ళపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి సతీమణి సంధ్యారాణి వారి కుమారులు సాత్విక్రెడ్డి, శ్రీయాన్రెడ్డిలు పాఠశాల విద్యార్థులకు బ్యాగ్లు, వాటర్ బాటిల్స్ అందించారు. అనంతరం స్వర్గీయ సుధీర్రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మాలకొండారెడ్డి, ఈశ్వరమ్మలు కూల్డ్రింక్స్ అందజేశారు. ఇదే విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు పలకలు, పెన్నులు, నోట్ బుక్స్, ప్లేట్లు, గ్లాసులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరెడ్డి, సీఆర్పీ బాదుల్లా, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతో జూదరలు అరెస్ట్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: డ్రోన్ కెమెరా సహాయంతో పేకాట రాయుళ్ల ను అదుపులోకి తీసుకున్న సంఘటన ముండ్లమూరులో జరిగింది. దర్శి సిఐ వై.రామారావుకు ఆజ్ఞత వ్యక్తి ఫోన్ చేసి పులిపాడులో పేకాడుతున్న సమాచారం తెలిపారు. ఎక్కడ పేకాడుతున్నది ప్రదేశం తెలియక డ్రోన్ కెమెరా సహాయం పేకాట స్థావరని కనుగొని జూదరులను సిఐ రామారావు, ఎస్ఐ నాగరాజు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద రూ.31500లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పరీక్ష కేంద్రాలు పరిశీలన



ముండ్లమూరు, మేజర్ న్యూస్: ముండ్లమూరులోని పదవతరగతి పరీక్ష కేంద్రాలను ఎస్ఐ వై.నాగ రాజు, తహసీల్దార్ లక్ష్మి నారాయణ పరిశీలి ంచారు. జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్, కె.జి.బి పాఠశాలలో పదవతరగతి పరీక్షలు జరుగుతుండగా ఆ కేంద్రాలను పరిశీలించారు.

విద్యార్థులకు మంచి నీరు అందుబాటులో ఉన్నాయా, మెడికల్ సిబ్బంది ఉన్నారా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ యువతకు ఆదర్శం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పిన్నవయసులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం ఉరి కంభం ఎక్కారని అలాంటి మహనీయుల ఆశయాలను నేటి యువత పునికి పుచ్చుకొని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూసపాటి వెంకట్రావు అన్నారు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో పంగులూరి కృష్ణయ్య భవన్ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి మండల నాయకులు శీలం ఆదినారాయణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా %జూ% వెంకట్రావు మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవులు స్వతంత్రం కోసం పోరాటం చేసి ఉరి కంభం ఎక్కారని నేటిపాలకులు దేశాన్ని విదేశీయులకు తాకట్టుపెట్టే విధానాలను అమలు చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడతా ఉన్నారని నేటికీ ప్రజలు తిండి, బట్ట ,గూడు లేక ఇబ్బందులు పడతా ఉన్నారు అని చదువుకున్న యువతకు ఉపాధి లేదని వారు కన్న కలలు నెరవేరలేదని అన్నారు ప్రజలకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ విధానాల కోసం యువత ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మండల నాయకులు బెజవాడ శ్రీను, టి రామారావు, చిన్నపరెడ్డి, బి ఓబులేషు, సిహెచ్ కొండయ్య, నుగ్గు శ్రీను, తిరుపతిరావు శంకర్ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్స్‌కు యువత బానిస కావొదు:ఎస్ఐ

### బెట్టింగ్ యాప్స్‌లో ఎవరు కూడా ఇన్వెస్ట్ చేయకూడదు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ రోజుల్లో యువత సెల్ ఫోనుకు బానిసలుగా మారుతున్నారని అలాగే సెల్ ఫోనులో కొన్ని వందల బెట్టింగ్లు యాప్స్, లింక్స్ ఉండటం వలన ఈజీగా మనీ వస్తుందని ఆశపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈజీగా మనీ ఏ విధంగా వస్తుంది అపోహపడి వాటిలో డబ్బులుని ఇన్వస్టెడ్ చేస్తూ వాని కష్టాలను జీతాన్ని వారి తల్లిదండ్రుల కష్టానీతని నాశనం చేసుకుంటున్నారు అన్నారు. బెట్టింగ్ యాప్‌లో ఎవరు కూడా ఇన్వెస్ట చేయకూడదని అలాగే వాటిని సమాచారాన్ని దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి తెలియ పరచాలని ఎస్ఐ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లో మొదటగా కొంత నగదు గెలిచినట్టుగా ఇస్తారని ఆ తర్వాత పెద్ద మొత్తంలో మీ దగ్గర నుంచి వసూలు చేయడం లేదా బెట్టింగ్లో పెట్టే విధంగా చేయడం చేసి మిమ్మల్ని మోసం చేస్తారని, బెట్టింగ్ యాప్స్ వాడటం, వాటిలో ఇన్వెస్ట్ చేయడం ప్రమాదకరమని యువత జీవితాన్ని నాశనం చేసుకోకూడదని ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా గోవింద మాంబ ఆరాధన మహోత్సవాలు



దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనంద ఆశ్రమంలో గోవింద మాంబ ఆరాధన మహోత్సవములు సోమవారం ఘనంగా నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధర్మపత్ని గోవిందమాంబ అమ్మవారి జీవ సమాధి నిష్ట వహించిన పర్వదినం సందర్భంగా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామివారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర శతనామావళి పూజలు, పుష్పార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించి మహా నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకి భైరవానందస్వామి తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వాహనాలు తనిఖీ



వ ా న ు వ ు ం త ు ని పా డ ు ,
మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు వేములపాడు రోడ్డులో వాహనాల తనిఖీలను ఎస్సై కె.మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు వేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని గేదలను రహదారుల వెంబడి వదిలివేసి రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ప్రతి ఒక్క యజమాని గేదెలను కాసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. గ్రామస్తులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంధర్భంగా సోమవారం అవగహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ ఏ.సృజన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, క్రమంగా బరువు తగ్గడం, దగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే టీబి లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యశాల సూపరిండెంట్ ఎమ్.వెంకట సుబ్బయ్య, డాక్టర్ వి.తిరుపతిరెడ్డి, జి.వెంకట ఫణి, టిబి యూనిట్ సూపర్ వైజర్ బాబురావు, డిపిఎంఓ ప్రసాద్ రెడ్డి, మలేరియా యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ సాయి ఈశ్వర్

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను కనిగిరి డిఎస్పీ టి.సాయిఈశ్వర్ యస్వంత్ సోమవారం సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును స్వయంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు .పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా, సెల్ ఫోన్లు అనుమంతించరాదని పరీక్షా కేంద్రం పర్యవేక్షకులకు సూచించారు. డిఎస్పీ వెంట ఎస్సై టి.శ్రీరామ్ ఉన్నారు.

## బెట్టింగ్‌లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు : సీఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌ల జోలికెళ్లి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ఖాజావలి అన్నారు. మండలంలోని ఏరువారిపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ దమ్ము వెంకటయ్య ఆధ్వర్యంలో బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ యువకులను లక్ష్యంగా చేసుకొని డబ్బులు ఆశచూపి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈమధ్య కాలంలో ఆన్లైన్ మోసాలు ,క్రికెట్ బెట్టింగ్ లు తీవ్రరూపం దాల్చాయని పిల్లలు సెల్ ఫోన్లలో ఏమి యాప్‌లు వాడుతున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు .బెట్టింగ్‌లకు అలవాటుపడి చాలా మంది ఆర్థికంగా చితికి పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియజేశారు. బెట్టింగ్‌లను ప్రోత్సహించే వారిపై సమాచారం అందిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రికెట్ ఆన్లైన్ బుకీలను తొక్కి తాటతీస్తామని వారి ఆస్తులను చట్టప్రకారం స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. బెట్టింగ్ భూతం జోలికి వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.శ్రీరామ్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంపై అంగన్‌వాడీలకు శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలకు వచ్చే తల్లులు, గర్భవతులు, చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా ఉండేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ డైరెక్టర్ జయలక్ష్మి అన్నారు. ఒంగోలు ప్రాజెక్టు పరిధిలోని రెండు భాగాలుగా భుజించి ఒకటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండవది కొత్తపట్నం మండలం అల్లూరు ఉన్నత పాఠశాలలో రెండు బ్యాచులకు శిక్షణ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సంతనూతలపాడు మండలం పేర్లమెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి ఆమె మాట్లాడారు. ప్రధానంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పుడు విస్తరానికి పోషణ విలువలతో పాటుగా మెరుగైనటువంటి విద్యను అందించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ఈ కార్యక్రమం చేపడతాం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రాజెక్టు సిడిపిఓ ఫణి రాజకుమారి, సూపర్వైజర్లు జి. రమాదేవి ఎం. అనూరాధ ఆదిలక్ష్మి వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.